
శ్రీ శివాయ గురవేనమః

మా రేడుగోడు



శివదేవుని వీరభద్రారాధ్యులు

శైవ సాహిత్య పరిషత్తు
7 వ లైను అరండల్ పేట
గుంటూరు-2.



శివశ్రీ ముదిగొండ శరభయ్య అయ్యవారు
వారి సతీమణి కనకరత్నమ్మగారు

తే:గీ॥ శ్రీదళంబుల కరలింగ పాదములను ప్రీతి
బూన్ప పూజయు మొగ్గడి పువ్వులమరి
పండి ఫలరూప శ్రీఫల। త్వంబు గాంచి
మరల గొను వారి నమరత్వ । మందజేయు.

తే:గీ॥ మున్ను మాతండ్రి నాపుట్టు । పూర్వమందె
నిత్యలింగార్చనాసక్త । నిష్ఠచేత
పాతె సుస్థలి మారేడు । జెతమొక్క
అద్ది ఏపొంది పెద్దదై । అస్తమించె.

తే:గీ॥ మఱల నాపితృసోదరుం । డటులఁ బూని
నాటెనొకమొక్క అవర । ణంబునందు
అద్దిసైతము ప్రత్యహ । మొద్ది కలర
దనరె బెంపొందీ చినిచిన్ని । దళములలర.

తే గీ. దాన పొడమెను మధ్యము । ధ్వాంతరముల
ఏకబిల్వము పంచబి । ల్వయముల ను
మూడుపూలాఱు కాయల । బోలియుంట
పొంగిపొఱలెను నామది । నింగియొక్క.

తే:గీ॥ చిన్ననాటనుగోలెఁ । కున్నమనసు
బిల్వదళముల నెన్నుటే । బ్రీతి విరిసి
అదియ అంతంత ఉసిగొని । అతిశయించి
పత్తిమొక్కల్ల నాటగా । బాటజూపె.

తే:గీ॥ అంతనొక్కెడ బిల్వద్రు । మాంకురంబు
భక్తిమైదెచ్చి పాదున । బాదుకొల్పి
పెంచు చుంటిని ఈదయే । తెంచు తఱుల
చిగురుటాకులు ననుబిల్చు । చెలువు జూప.

తే:గీ॥ తొలుతగల ప్రాకు కెదురుగా । వెలయు కతన
పొలుపురేకెత్తె యభిముఖ ! స్ఫూర్తిమీరి
రెంటి నడిజేరి ఒకసారి । కంటజూడ
తరముగాదయ్యె ద్విముఖముల్ । దనరకుంట.

తే:గీ॥ ఆంటుసోకులు సోకని । యటుల చుట్టు
పిట్ట గోడలు లేపితి । బిల్వములకు
దరిని శాబాతు రాళ్లను । తాపితంబు
జేసి బారులు దిద్దితి । చెలువుగదుర.

తే:గీ॥ వన్నెచిన్నెలు గావించి ! సున్నమలది
రాజబాటలు సోపాన । రాజి వేది
కలును నందులు లింగముల్ - కనుల పండు
గొనర నిల్పితి శ్రీధ్రువు । లుండుచోట.

తే.గీ॥ అదియు మామక పూర్వపు । ణ్యైక బీజ
ముద్భిదంబౌచుద్విగుణిత । భూజమయ్యె
ననగ పెరటిలో జంటయై । అధిగమించె
శివుని యెలతోట కుజలక్ష్మి । చిత్రణమున.

తే:గీ॥ దినము తరబడి వారాలు । తిరిగి నెలలు
వత్సరాల్ గూడ గడచెన । వారితముగ
సమయ పురుషుడు పదముల । సద్దుమాలి
కల్పకల్పాంతసీమల । గడచుగాదె.

తే:గీ॥ నిర్మలోదక సేచన । నేస్తమిచ్చె
కలపులెడవీయ బూనగా । కనికరించె
కనులవిందుగ గుబురులు । గ్రమ్ముకొన్న
పారిజాతంబనాతట్టు । పత్రిచెట్టు.

తే:గీ॥ కందు వేకుండ బెంపొందు । చందువలెను
దినదినోత్తర వృద్ధిగా । తనికె మిగుల
దానితోడుగ బోదెయు । దట్టమగుచు
శ్రీఫలంబుకు జవ్వని । సిరుల నొసగె.

తే:గీ॥ కనగ నిస్సంకటంబులౌ । కంటకముల
వీరభద్రుని పళ్ళెపు । విధులయందు
భక్తిగొను నారసంబుల । పగిది మెయిని
దాల్చెనానొప్పె శ్రీద్రుమపు । దశ్శరభగ.

తే:గీ॥ నాట సుమశరశరహతి । ఈటుబోవ
బిల్వవృక్షము ముళ్ళతో । మృదుమనంబు
గాటముగవేసెగాబోలు । కామిగాగ
కినుక శ్రీలోలుడై యుండు । ఘనుఘ్నునెంచి.

తే:గీ॥ నవనవోన్మేషయౌవన । జవమునంది
సాటి తరుమండలిని నేన । మేటిననుచు
ఇహపరఫలాదులకు నాంది । ఇదియనుచు
మొగ్గదొడిగెను శ్రీవృక్ష । మగ్గలికగ.

తే:గీ॥ పత్రపత్రాంతరంబుల । ప్రసవమందు
వికసితోజ్వల సుమషండ । వీథులరయ
నీలి ఉప్పరమందున । నెం వుగొన్న
మిన్కురిక్కల సంచుల । మేలమాడు.

తే:గీ॥ పృథివి కార్తీకమాసిక । బిల్వయాత్ర
తేజరిలు భక్తకరగత । దీపికాస
హస్రమనగ శ్రీద్రుమలతా । హస్తములను
వికసితోజ్వల సుమముల । విరివిదాల్చె.

తే:గీ॥ కలిమి వెలదియ బిల్వమై । గ్రాలుకతన
పుష్పవతియయ్యె పూరెమ్మ । బూరటిల్ల
మంగళారతి బాడెడు । మగువలట్లు
తుమ్మెదల పిండుఝుమ్మని । గ్రమ్ముకొనియె.

తే:గీ॥ శక్తివైశిష్ట్యమును వీడి । శర్వునొండె
లింగరూపత బూజించు । భృంగిభంగి
పానవట్టంబులనువీడి । బైల్వలతలు
కసరుగాయల లింగాల । కరణిదాల్చె.

తే:గీ॥ కల్పకల్పములందున కమలజేయు
కరకశలార్చనబాణలిం గంబులనగ
పిన్నకొమ్మలమారేడు పిందెలమరె
సర్వలింగాంగసాహిత్య సౌష్ఠవమున

తే:గీ॥ నాగలింగపుష్పముల విన్నాణమంది
శ్రీద్రుమంబున పూబిందె। తెనకమెసగె
భక్తహృత్పుండరీక స। త్ప్రాణలింగ
సంస్థానము దెల్పెడి। ఛాయలనగ.

తే:గీ॥ శ్రాంతజనులకు విశ్రాంతి। జాడలొలికి
పండుబారిన ఫలముల। వంగిరాలి
వచ్చిపోయెడి జనులక। వ్వారిగాగ
శ్రీఫలంబుల నందిచ్చు। శ్రీఫలంబు.

తే:గీ॥ ఎదిగె ఫలభారనమ్రమై। చదలునాక
తరువు శాఖోపశాఖల। కడలబర్వి
ఆద్దిఎదిగిన సామది। దద్దబకిత
నీడవలెతరుపదమూల। నీడమందె.

తే:గీ॥ పల్లవాంబరమునవన్నె। పైటవేసి
పుష్పొడినిమేనిపూతగా। బూతబూసి
మందమారుతగతిచేత। చిందులాడు
సిరులచిల్కెడు నాచిన్ని। శ్రీద్రుమంబు.

తే:గీ॥ భక్తులెల్లరు తరుమూల । పదముఁడాయ
శీలవంతులు పత్రిద । ళాలుగోయ
పులుఁగుగమికెల్ల శరణమై । పొంతదీయ
జీవకామ్యప్రదాయియౌ । శ్రీద్రుమంబు.

తే:గీ॥ నేనేగాకెందరెందరో । నియతితోడ
పత్రిచెట్టును వఁగొని । ఫలముఁగోరి
గాలిసోఁకుడు నిస్సంతు । గ్రహవిదృష్టి
ఒడలిపేడలవరుసగ । నోసరించి.

తే:గీ॥ బంభరమ్ములు గంధపు । ష్పములయాస
రెక్కలల్లాడగాన త । రిక్షమెఁగసి
రెమ్మపైప్రాలి పుష్పర । సమ్ముఁగోలి
ఫలము పరలోకమందున । బడయుద్రువము-

తే:గీ॥ పశువుఁన్నంది జలముల । పాదతీర్థ
మారగింపుననైవేద్య । మాభరణత
భూతినోషధి శ్రీద్రువు । భూతవిభుడు
విశ్వకళ్యాణకారిగా । వెలయజేసె.

తే:గీ॥ ఫాలతటమున మాత్రమే , పరమశివుడు
మూడుకన్నులదాల్చుట । పొందుగాని
ఆ నఖాగ్రము త్రిదళాంబ । కాళిదాల్చె
మురువుగొల్పెడి మాబిల్వ । భూరుహంబు,

తే:గీ॥ వివిధరకముల మారేడు । చివురులందు
వర్షబిందు ప్రపాత సం । పత్తుగనగ
శుక్తులందున మిగుల సం । శోభిగూర్చు
అణిముత్యాలవృశ్యమై । హాయిగొల్పు.

తే గీ॥ బిల్వదళగత జలబిందు । బింబితమున
సముఖపవనజనదృశ్యమ । సంఖ్యమగుడు
బ్రహ్మగర్భస్థ బ్రహ్మాండ । భాండసమితి
తలపు గూర్చును యీ బిల్వ । తరువునందు

ఆ:వె॥ మూడురాళ్ళ ముక్కు । పుడక చందంబగు
చిన్ని చిన్ని లేత । శ్రీదళములు
అరుణరుచులఁగుప్పి । ఆర్యా మహాదేవి
రకరకాల ముక్కు । రాళ్ళ బోలు

తే:గీ॥ సతియు గంగయు చంద్రుడు । స్వార్థపరత
శివుని మెయి జేరగోరగా । శ్రీ ఫలంబు
భక్తహితమునుగోరి ని । స్స్వార్థపరత
అర్చనావిధి శంభుమే । నందగోరు

తే:గీ॥ ఎండ వడలి వాన దడిసి ఊదజడిసి
తపముజేసెడి బిల్వ పా । దపము ఫలము
విశ్వమానవజాతి క । ర్పిత మొనర్చె
మిన్ను మన్నులు జగతిపై । యున్న వరకు

తే:గీ॥ మూలపదమున నిల్పి ఆ । పూర్వభంగి
త్రిదళ నేత్రాయుతోన్నయ । దృష్టినిల్పి
ఊర్ధ్వశాఖాభుజంబుల । నూర్ధ్వరేతు
వలచు త్రైలోక్య మూలూర । పాదపములు

తే.గీ॥ తళుకు తలిరుల కనుకలి । కులుఁకుజూప
చివర కవలిక నభినయ । శ్రీలుఁగురియ
వికసితోజ్జ్వల సుమములు । పెదవి విప్ప
భంగిమము దెల్పు శైలూష । పాదపములు

తే గీ॥ పత్రిదళములపై బ్రీతి । పరమ శివున
కేయుగంబున గల్గెనో । యెఱుగరాదు
ఇత్థమను పరిశోధకు । లెవరు లేరు
కాలపూర్ణయ మింతైన । గానరాదు

తే గీ॥ పుట్టుపూర్వమె మావాండ్లు । బొట్టుబెట్టి
తాళిగట్టిఁ గాబోలు । దైవమనుచు
లేనియెడ ఇంతమరుఁలేల । లింగపూజ
పాణి పాగదు సుంతైన । పత్రిలేక

తే:గీ॥ శ్రీగిరీంద్రము మున్నగు । క్షేత్రతతుల
భువన సంచార శాండిల్య । భూజ సమితి
కద్దు కద్దని పెద్దలు । కలయ బల్కు
కథలు చెలికింపు సొంపులై, గగురు పెనుచు

తే:గీ॥ రేడు రెరేడు కెందమ్మి । రేడు కలిమి
రేడు కాశ్రేతు మున్న గలి । రేళ్ళ టిక
ప: మితిని దెల్పు మారేడ। పరిమితార్థ
సూచకంబగు మాసామి । వాచకంబు

తే:గీ॥ జగతి మారేడు శబ్దమే । జనుని పోట
వెడలునో ! యాజనికి రేడు । బిల్వతరువ
టన్న యర్థము దోచు హ । రాత్తుగాను
ఁంటువారికి నేకెడి । అత్తరువలె

తే:గీ॥ పాపములగాక ఈష్టాద్రి । తాపములను
విశసనము జేయ జాలుట - బిల్వమయ్యె
ధిమల శాండిల్య ఋషివోలె । విప్రపూజ్య
వినుతిగాంచుట శాండిల్య । వృక్షమయ్యె

తే:గీ॥ రూప పరివర్తనంబున । లోకమంను
నటన గావించ శైలూష । నామయయ్యె
త్రిదశమస్తక ధార్యమై । శ్రీదమగుచు
వెలయు కతమున మాలూర । విటపియయ్యె

తే:గీ॥ శ్రీపదముగాని లేక శ్రీ । ప్రియముగాని
ఫలముగలదౌటచేత శ్రీ । ఫలమునయ్యె
ఆత్మకామ్యార్థ సిద్ధికై । అభినుతించు
మానవాళికి పెరటి సం । తానమయ్యె

తే:గీ॥ సప్తదళములు మఱియున । చారడేసి
దళములును మొదుగాకంత । దళములమరి
పలురకంబుల జూపట్టు । పత్రిచెట్టు
నవనవోన్మేష వేషస । న్తాన గరిమ

తే గీ॥ భూతిపూర్ణము మారేడు । బుర్ర కూరి
పూన్కి ధరియించ నగజిత । పుణ్యమంద్రు
గాంగతోయము పరశివాం । గంబునంది
పరమ పావనీ తీర్థమై । బఱగురతి.

తే:గీ॥ అన్నిటకు మిన్న శ్రీదళ । మెన్నికయగు
ఆలిసుతులకు సైతంబు । నలపిగాని
సర్వదేహాంగముల బ్రాకి । శర్వమౌళి
గునిసియాడెడు లోకైక । గురుతగాంచి

తే:గీ॥ అంబఎడబాటుకాల మం । దైన శివుడు
శ్రీ దళంబుల నెడబాసి । చెలగినటుల
ఏకపత్నీకి శ్రుతులకు । నోకలేదు
పల్లవాంచిత మాలూర । ఫలవశాత్తు

తే:గీ॥ వనమహోత్సవ దృశ్యముల్ । దనరుగాని
పెక్కుచోటుల వైభవో । పేత మగుచు
మున్ను శ్రీగిరి పల్లన్ను । ముద్దుగన్న
బిల్వ వనపాటి కోత్సవం । బెచటగలదు

తే:గీ॥ అన్ని వృక్షములందు నే। దైన గుణమె
కాని మారేడు తరువున। గణనజేయ
కాండఫలపత్ర సుమమూల। కాష్ఠవాన
దర్శన స్పర్శనాదు లా। దర్శ గుణము

తే:గీ॥ అన్ని అటులుంచి శ్రీవృక్ష। మందునెన్న
మేల్మిబంగారు తళుకులు। మించి వెలుగు
హరి సతీమణి వృక్షమై। అలరు కతమొ?
మేరు ధన్వీకరస్పర్శ। దారు కతమొ?

తే:గీ॥ పూనిక మిన్నేటి తామర। బూజసేయ
ఫలములేదని మారేడు। భావ మలర
శాఖశాఖల శ్రీఫల। సంతతులను
భక్తులకు జూపు నేక బి। ల్వార్చనంబు

తే.గీ॥ ఫలసమూహము బ్రహ్మాండ। భాండసమితి
పర్ణ వర్ణత, శాబ్దిక। బ్రహ్మ త్రిదళ
ములు, త్రిమూర్తులు, బోదె, ఇం। గలపు నిట్ట
భూనభంబుల నొఱియు శ్రీ। భూజమునకు

తే:గీ॥ కనులు గల్గిన దానికి। గల ఫలంబు
గాంచవలె సంజ సాంధ్యరా। గాంచితంబు
అరుణ కిసలయ సర్వాంగ। తరుణిమంబు
శిశిర ఋతువున చిగురించు। శ్రీ ద్రుమంబు

తే:గీ॥ అరుణ కరక్రాంతి చక్కలి । గిలి యొనర్ప
మందమారుత హతి ననల్ । స్పందమవుడు
వెయ్యి మోముల దరహాస । అయ్యెననగ
వరగలించెడు మాలూర పాదపంబు

తే:గీ॥ అల మనోహర కుండిత । లంటిపోసె
శ్రీ గిరీంద్రము పవళింపు । సెజ్జబఱచె
బిల్వవాటిక ఎలఁదోట । బ్రీతి గూర్చె
మల్లికార్జున లోకైక । వల్లభునకు

తే:గీ॥ జైల్వమారుత సంస్పర్శ ! మై జెలంగ
రాజయక్ష్మ పటాపంచ । లగుట గనక
ఓషధీశుడు సోమేశు । నుపచరించె
సార్థకముగాని నామ సా । మ్యంబు జెంది

తే:గీ॥ పుడమి మారేడు సీతలే । కడగడంగు
సర్వ త్రిదశుల కచ్చోటు । స్థానమంద్రు
భక్తినచ్చోట నిలువ సౌభాగ్య మంద్రు
పుట్టగతిలేక పోదురు । పుణ్యులంద్రు

తే:గీ॥ ఎండు పత్రియొ పచ్చిదో । ఈశుకాళ్ల
దాప వారల బహుజన్మ । తాపముడుగు
పాదులోగల మృత్తిక । పాపమడచు
ముల్లు గ్రుచ్చి జముబాధ । త్రెళ్ళిపోవు

తే:గీ॥ వేంకటేశుని పూజకు । విఘ్ననాథు
పూజకును దుర్గపూజకు । భూతనాథు
పూజకును బిల్వపత్రి ఆ । పూర్వనాక
పారిజాతార్చనా నిభం । బై దనర్చు

తే;గీ॥ రంగనాథుని దేవతా । లయమునందు
శ్రీమహీరుహమున్నట్లు । జెప్పవిందు
నరుకయత్నించు రాజు స్వ । ప్నంబునందు
రంగనాథుడె అడ్డైన । నంగ విందు.

తే:గీ॥ కురలి శ్రీగిరి కోటప్ప । కొండ మఱి వి
కారబాదు పాకాల గా । గల విడుదుల
నారుబోసిన రీతి ఆ । పారమగుచు
బిల్వ వనషండములు యెంతొ । బ్రీతినించు,

తే:గీ॥ జన్మనిలుపు శాండిల్య సం । జాతి నిల్పు
దాన నాపత్రిదళముల । మానవాళి
శర్వపూన్ప జని మృతుల ! జాలు నిలిపు
రీతి జూపట్టు జాలి మా । రేడుచెట్టు

తే:గీ॥ ముండ్లకవచముగొని కడ । గండ్లు గుడిచి
గట్టు పుట్టల చెట్టునై । కడుతపించి
స్థాణుపదమున బ్రాలుదున్ । శరణవ్రతము
గలది శాండిల్యముని నామ । క్ష్మారుహంబు.

తే:గీ॥ ఘోరనరకము దీసు మా । లూరతరువు
తారణంబున కిరువు మా । లూరతరువు
మారిగణముల నడచు మా । లూరతరువు
వీరసంతతి నొద్దు మా లూరతరువు॥

తే:గీ॥ వైదికాచార విప్రుల । వసతులందు
గిద్ది మారేడు ప్రాంజలుల్గ । గిరిశపూజ
లొక్కటను గూడియుండిన । చొక్కమైన
నందనోద్యాన వైభవా । నంద మవదె ?

తే:గీ॥ మండలావధి వ్రతియై న । మంత్రకముగ
నూటయెనిమిది మారుల । న్యూనభక్తి
శ్రీఫలంబును వలగొన్న । స్వేష్టఫలము
లూటవోలెను తంపరై । ఊరుచుండు.

తే:గీ॥ శ్రీఫల స్పర్శ యొంచగా । జిగట యగుచు
పట్టివిడువదు మనమెంత । పాటుపడిన
పరిమళ ద్రవ్యమును ముట్టి । కరము గడుగ
ఆ సువాసన మాయునే ? అంతమాత్ర.

తే:గీ॥ శ్రీఫలాసక్త సద్భక్తి । శివముదూలి
కైతముప్పురి నల్లితి । గానఫణితి
లోన గల ఆశయములు క । ల్లోల మగుడు
పెదలి గట్టుల ద్రెంచి ప్ర । వించుగాదె !

తే:గీ॥ నేతిలో ముల్కు వోవ పృ । [illegible] క్తి
[illegible] కి పెంచితి పత్రిరి । మూకులిటుల
సలిల సేచన మాచి పూ । జాంతమున గను
శైవసిద్ధాంత సంగ్రహ । శక్తితోడ,

తే:గీ॥ ఇది యపూర్వాగ చరితంబు । ఇహపరైక
[illegible] ద్ఘాత మహత్వ । [illegible]
వినుడు సత్తర చరితంబు । [illegible] నేడు
ఎ[illegible] గగ్గోలు [illegible] । [illegible]

తే;గీ॥ మాయద్వైతము ఒక ముని ! [illegible] వేళ
తుండిలానంద భరిత హృ । [illegible] సంభము
రంధ్ర మొనరించె [illegible] । [illegible] మెన్న
ప్లానను మహా[illegible]రమై । మొనవోచు.

తే గీ॥ శ్రీ [illegible] నంద [illegible] నటు । [illegible]
చటుల చంద్రప్రభంజన । జనము నంది
వీచె నొకటిజి సుడిగొని । బిట్టుగాను
చెట్లు చేమలు తనతోడ । చెరిగి [illegible]

తే:గీ॥ ఆముని యోగాని అంతమేమి । అమ్మ [illegible] బో !
ఇంద్రజాలము వలె మింట । నేచె [illegible] బ్బు
వానకాళ్ళను తోడు తు । [illegible]
చవలుగా ధాంధకారమై । జలపరించె.

తే:గీ॥ ఇరుగు పొరుగు నెవరెవ్వ । రెంతబాధ
చెందుచుండిరొ ! తెలియగా । శివున కెఱుక
కాఱుచీకటిచే కంట్లు । గానరామి
బైట తలదూర్చరామి ని । ర్భయములేమి

తే:గీ॥ పిల్లి దూకగ తోడ్తో గు । భేళ్లుమనుచు
గూలు కుండలవలె పాత । గోడలెల్ల
పెల్లుమని గూల గుండెలు । ఝల్లుమనగ
బందితులవోలె పౌరులు । బాధగనిరి.

తే:గీ॥ ప్రళయతాండవ పండిత ! పాదతలవి
ఘట్టితక్షితి సంభవ । గ్గర్జలనగ
వారకయే ఘోరు కురిసెడి । వానకాళ్ళ
తాకు మనుబుట్టె దొడ్డరొ । దలు కలంచి

తే:గీ॥ ఆటి నిశి సర్వజంతు స । న్తానములకు
స్థానమేలేదు శంపా ల । తలు పిడుగులు
ఉఱుమూలవి దక్క స్వైరవి । హరణమునకు
ప్రళయధారా ధరంబులన్ । భాతి గురియ.

తే:గీ॥ చపల వెలుగున మ్రాకుల । చాయలలరి
వెండి కనుమొఱుంగుచునుండ । విశ్రుతమయెడి
హస్తలాఘవమున వస్తు । "వస్తి నాస్తి"
భావసందేహ దృశ్య వి । భ్రాంతిలీల

తే:గీ॥ శస్త్ర శాఖోప శాఖల । శాఖలెల్ల
మారుతాఘాతమున పర । స్పరముదాకి
అట్టహాస ముఖంబున । నట్టె గూలె
తుంగతాడికి జనములు । త్రుంగినటుల

తే:గీ॥ మాఘశివరాత్రి రాత్రిని । మానవాళి
జాగరముసేయ జాగంట । సవ్వడివలె
వర్షపాత నినాదము । వారితముగ
ఏకముఖమున ఘోర్కొనె । ఇలకఱంగ

తే:గీ॥ హరజటాజూట నిస్రవ । దమరగాంగ
ధారలను చంద్ర చంద్రికల్ । దవిలినట్లు
మించుతళుక్కున మెఱసెడి । మేఘముక్త
వర్షధారలు నేత్రప । ర్వంబు గొలిపె

తే:గీ॥ చదలవ్రేళ్ళాడగట్టిన । సర్పములన
వానధారలనేకమై । వనలు గూర్చె
వడి హుటాహుటి । పరువిడు పాపలన
వానవెల్లువ లమితమై వసుధ బాఱె.

తే:గీ॥ మిట్ట పల్లములను భేద । మింతలేక
నిండినిబిడీకృతంబయి । నీళ్ళవరద
సదమలేకామ్రమలైంగ్య కా । శ్యపి ననేక
ఘట సహస్రాభిషేకాంబు । గతిని నిలచె

తే:గీ॥ హేమయు శరణుడు నిశిపూజ । జరుపునపుడు
ధూప ధూపము నానిమబ్బు । దోచెచదలి
[illegible] మొత్తిన [illegible] । [illegible] తముఁ [illegible] రె
[illegible] కిరణ మెఱుపులు । దనరె దెసల

తే:గీ॥ [illegible] రకము ధారశైకారు । వానతాళ్ళ
[illegible] బుద్బుద లింగములో । పుట్టికొలది
[illegible] తీ[illegible] ప్ర । శస్త్రమైన
కిరటములో పోనివట్టాఱి । కరఁగిపోగ.

తే:గీ॥ పటపట ధారాభిషేకనో । ప్లవము గదుర
[illegible] హోయ సతులము పా । త్రత వహించె
[illegible] ప్రక్రియ [illegible] తనమై । రొదజలంగె
జీర్ణలింగాగ్రమున వృష్టి । చినుకు నపుడు

తే:గీ॥ జానపదము [illegible] ప్రజలు । చక్కఁ జిదచి
కురిసె మాదోవనే ఘోర । జలధరంబు
మార్గములు వ్యస్తమయ్యె వీధి । మార్గణంబు
లిక్కమున నాటినట్లు । రయము మీరి

తే:గీ॥ జిట్టి అదనున పెనుసద్దు । ఇంటిపెరటి
[illegible] మూఁడు పెనవచ్చె । ధడిలు మనుచు
[illegible] ఫలమాచనాలకు । బహువరాలు
దోచె కనలుచు హృదయమాం । దోళితముగ

తే:గీ॥ అవని శవజాగరంబునా । నడచు రాత్రి
తిప్పి తిప్పగ గడచి తా । తెల్లవార
కాన్పుకాంచుచు కాకముల్ । కలయ దిరిగె
చెప్పనట్టిగ గతి జనుల్ । జాగరిల్లె,

తే:గీ॥ బీటవాఱెను పావన । కోటరములు
పోటుదప్పెను కోటల । పాటవంబు
మేటిగాఱను వాకిట । బాటవెల్ల
కోటబురుజుల దైన్యము । చాటుచుండె.

తే:గీ॥ జైత్రయాత్రల పురి వీడి । పతికిలబడు
నా కోట పురగృహ । ప్రాంగణముల రాజ్యర
ల్లి వెలవోయె నిజపూర్వ । విభవముడిగి
బిట్టు సుడిగాలి వానకా । ఘృట్టిపడగ

తే:గీ॥ దైవగతికిని దూఱుచు । దద్దరిలుచు
అక్కలింగటుని కడ్డకు । నద్దుకొనుచు
ఉచ్చస్వరమునను శివనాదు । మ్రుట్టిపడగ
దొడ్డిగుమ్మము దరిజేరె । తొల్లిటివలె

తే:గీ॥ సత్య శ్రీవృక్ష దర్శన । నియమ మొప్ప
దృష్టి సారించి దక్షిణ । దిక్కు జూడ
బయలు గాన్పించె శ్రీ తరు । ప్రాంతమందు
గగనమందున నామది । గలసినటుల

తే:గీ॥ తేఱిపారగజూచితి । తిరిగి యటనె
ఒరిగె నొకప్రక్కభూమిపై । భూరుహంబు
అతలమంటెను మద్భూద । యంబు దాని
లేప పనిమట్లు జగతిలో । లేవొ ! కలవొ !

తే:గీ॥ నరనరంబున తంత్రి ని । నాదమయత
కంగు కంగునమ్రోగె శో । కస్వరంబు
రథికు డీల్గిన రథము కో । లాహలమున
నుండి జీవచ్ఛవంబునై । యుండినటుల

తే:గీ॥ దుఃఖసాగరమంద్రు యెం । దుండు నెక్కొ !
కాంచలేదంతవఱకు నా । కంటితోడ
నేడు శ్రీఫలభూరుహ । నిష్క్రమమున
కంట వింటిని అనుభవా । క్రాంత బుద్ధి.

తే:గీ॥ ధాతనాఱొమ్ము గ్రుద్దగ । ధైర్యముడిగి
పత్రిచెట్టును పడగొట్టు । వ్యాజమునను
చీల్చిచెండుడెనాఱొమ్ము । చిదుకబొడచి
జాతకంబున తరువుకు । చీకుగలిగె

తే:గీ॥ అన్న తండ్రియు తల్లియు । నస్తమించు
నపుడు లేదింతశోకార్తి । నరనరంబు
పట్టి పెకిలెను మానస । పద్మమఱయు
ప్రళయ మారుత తృణగతిన్ । పఱికిపోయె.

తే:గీ॥ ఉంటినో ? లేనొ? యేమను । చుంటి నొక్క
భావనామయ జగము స । మాప్తమయ్యె
నిర్గుణము నిర్వికారము । నిష్క్రియత్వ
మలరె సతిశయ వేదనా । వ్యాప్తివలన

తే:గీ॥ మసులుగొను వస్తుతత్వంబు । విరియు నపుఁ
గల్గువేదనతో నర । కైక బాధ
పోల్చ గడ్డిపోచకు సరి । పోలదనగ
అనుభవజ్ఞులు మాత్రమే । అరయగలరు.

తే:గీ॥ ఎట్టకేలకు మది బిగ । బట్టి వేళు
బిల్వవృక్షము గలదన్న । బిగువుతోడ
కొలది దినములు గడపగా । కొంటెధాత
దాని కేసియె మైలలు । దనరజేసె

తే:గీ॥ పిదప కొనకొమ్మలాపిగా । మొదలు వఱకు
వాడజొచ్చెను శాండిల్య । పాదపంబు
సాగిరావయ్యె మాంత్రిక ! శాంతివిధులు
చచ్చువానికి ఔషధం । బిచ్చునటుల

తే:గీ॥ రూపురేఖలు తరుగుచు । రోజురోజు
శల్యమాత్రావశిష్టుడౌ । జనునివోలె
ఎండు కొమ్మల విదళమై । ఎడద కలచె
గళగత ప్రాణియౌచు శ్రీ । తరువరంబు.

సిద్ధ సిద్ధాబ్ది గజ శక్తై । శ్వ కిం కమక
బహుకంబుబు పాలియించి । నాస్తగోనక
పా కమార్తిత సత్వస్థ । చోరస్మృతి
నస్సు వెంటాడె ననిదోచె । నట్టి ఉటని

తే:గీ॥ అంటు మొఱ నేకెనో ! త తిపప్పి
జగితెనా ! అసహాయ వా . ద్రైవ తా !
సంశయం దోళి । జత । స్వాంతము దు
ఏయుంగ జాంను కటు ! ఇక । చిత్తమనుచు

తే:గీ॥ విశ్వరైశ్వర్యము ... । వస్తుగోపక
శాశ్వతైశ్వర్యము పంక । స్వాత్మ వ
అద్దుం లో నైంధవ ఉద్ధు । ఉద్ధ నట్లు
మాయదైవము నగొంచ । ప్రమోదమిపి,

తే:గీ॥ నిజ ప్రకస్మృతి సంకేరి । నెమ్మి జూచు
పూటసిరంబు దేనికి । బ్రతికినట్టు
పిడకై ఏసు ఎద్దాని । జూదవంటు
హరహరా ! యెట్టులీతాప । మాప్తకొందు.

తే:గీ॥ దుష్ట సంసార స జాత । దుఃఖ తము
నొగ్గగ్లుడుగాని ఆ । సువసుర్తి
రాంమార్గావరోధ శి । లాప్రపాని
మొద్దుకొందునె ! శిష్యుడ న । వృద్ధుకొనక

తే: గీ॥ చిత్తజల్లులు చివురుల । చిందినిలచి
గాలితాకున జలజల । రాలునట్లు
సత్వర శ్రీ ద్రుసన్ని వే । శంబు ఒడిగి
విఱివి దుఃఖాశ్రువుల్ । వెల్లివారు

తే: గీ॥ తలపునకు రాకమానదు । తలచికొన్న
తాళజాలను తలపెల్ల । తరుమయంబు
మాడసియుండిన మారేడు । ద్రౌనుతుదకు
గాలిసోకన నన్నట్టి । గాసిబఱచె.

తే: గీ॥ జన్మ శతకృత పుణ్యవా । సనల బలిమి
ఇంట నిలచెను మారేడు । జంటవెలచు
జన్మ శతకృత పాపవా । సనల బలిమి
ఇంటగడచనె మారేడు । జంటనేడు

తే: గీ॥ గోడుగావ్యాంత విరతిక । కుశలమవమి
ఉత్తరోత్తర మానంద । ముప్పతిల్ల
పెంచితిని వెండి శ్రీతరుల్ । పెరటిలోన
శ్రీ ద్రుకారుణ్య సంపాత । శ్రీలు విఱియ

తే: గీ॥ భక్తిరసపార్థి ఆత్మగ । ర్భస్థమగుచు
శ్రీ ద్రుపాతౌర్వ ముఖమున । చిటచిటమని
స్వీయకవితా వనంబు ముం । చెత్తివైచె
నర్థగౌరవ వీచిక । లలర దెసల

తే:గీ॥ ఎలరు సిరికొండకొమ్మల । పొలుపుగాంచి
కొండఁబ్రాకుచు మారేడు । మండలలరి
నాటి పర్వత వర్ధని । సాగనేటి
శరణ వర్ధని శ్రీ శాఖి । పెరుగుచుండె

తే:గీ॥ జయము చిరిబిల్వతతిక త । చ్ఛరణ మతికి
జయము శ్రీదళ సంపూజ్య । శంకరునకు
జయము త్రిసుపర్ణమను వచో । మ్నాయమునకు
శ్రీ ధ్రువుల కున్కి భారత । క్షితికి జయము

మం॥ త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ।
ఉర్వారుకమివ బంధనాన్మృత్యోర్ముక్షీమాయమృతామ్.

జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్, గుంటూరు-2. ఫోన్ : 21907